ఆగస్టు 2008

# స్పందన

ఆధ్యాత్మిక మాసపత్రిక

విడి ప్రతి వెల 10/-

"మీరు నా వాక్యమందు నిలిచినవారైతే...
సత్యము మిమ్మును
స్వతంత్రులనుగా చేయును"

యోహాను 8:31-32



దుబాయ్‌లో డా॥ దేవ గారి
వాక్య పరిచర్య



లండన్, షార్జాలలో
ఆచార్య గారి వాక్య పరిచర్య

1976-2008
32
సంవత్సరాలుగా
దేవుని అపార కృపలో

# స్పందన
ఆధ్యాత్మిక మాసపత్రిక

*The largest circulated Telugu monthly since 32 years*

ఆగష్టు 2008 సంపుటి 32 సంచిక 8

వ్యవస్థాపక, ప్రధాన సంపాదకులు : ఆచార్య ఆరార్కె మూర్తి
ప్రచురణకర్త, సంపాదకులు : డా॥ దేవసహాయం దండల
గౌరవ సంపాదకులు : డా॥ జ్ఞాన భాస్కర్,
సంపాదక వర్గం : బ్రదర్ జి. దేవరాజు, బ్రదర్ కె. పరమానందం, బ్రదర్ ఎన్. దేవానంద్, రెవ. కె.జాన్‌మోజెస్, శ్రీమతి ఎన్. లిల్లీ భాస్కర్, బ్రదర్ ఆర్. భూషణం

## ఈ సంచికలో

స్వాతంత్ర్యం
ఇదిగో అసలు స్వాతంత్ర్యం
సత్యము-స్వాతంత్రుడు
అంకుల్ నన్ను క్షమిస్తారా!
బైబిలు లోని పేర్లు వాటి అర్థాలు
సంఘము స్త్రీలు మాట్లాడుట
మతం మత్తు
నిర్గమకాండము

## చందా వివరాలు

| | స్వదేశంలో | విదేశాలకు |
|---|---|---|
| 1 సంవత్సరం | రూ. 100 | $ 20 |
| జీవిత సభ్యత్వం | రూ. 1000 | $150 |

అందరికీ అందుబాటులో ఉండాలని సం. చందా రు.100 గానే ఉంచాము. వాస్తవానికి రు.150 ఖర్చవుతుంది. పత్రిక చందాకు మించి పరిచర్య అభివృద్ధి కోసం కానుకలు పంపుచున్న చందాదారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు, స్పందన పరిచర్య నిమిత్తం మీరు పంపే కానుకలు, చెక్కులు, డ్రాఫ్టులు, ఎం.ఓ.లు, స్పందన SPANDANA పేరు మీద ఈ క్రింది అడ్రస్‌కు పంపాలి.

స్పందన ఆధ్యాత్మిక మాసపత్రిక
పోస్టు బాక్స్: 415, గార్లపాటివారి వీధి,
దుర్గాగ్రహారం, విజయవాడ - 520 002.
ఫోన్స్ : 0866 - 2456547
సెల్ : 93466 16347

*Founder & Chief Editor*
**R.R.K. Murthy**
Printed, Published and owned by
**DEVASAHAYAM DANDALA**
Printed at Spandana Offset Printers, VJA-2. Ph : 2430 148,
For Spandana Graphics & Published from
# 30-3-13, Durga Agraharam, Vijayawada - 2.

# మనలో మాట

క్రీస్తునందు ప్రియపాఠకులకు,

ప్రధాన సంపాదకులు, సంపాదకులు ఇద్దరూ కలిసి మీకు స్వాతంత్ర దినోత్సవపు శుభాకాంక్షలు యోహాను 8.31,32 తో తెలియజేస్తున్నాము. "మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుండి సత్యమును గ్రహిస్తారు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేస్తుంది". ఆధ్యాత్మికంగా మీరు స్వతంత్రులయ్యారు కదా ! ప్రేమతో మనల్ను మనం ప్రభువుకు అప్పజెప్పు కుంటున్నాము. సరే, ఈ మధ్యనే మొట్టమొదటిగా లండన్‌కు, మరోమారు దుబాయ్‌కు వెళ్లి పరిచర్య చేసిరావటానికి ప్రభువు కృప చూపారు. ఈ సేవా వివరాలన్నీ ఈ సంచికలో మీకు తెలియజేస్తున్నాము.

జులై 10 వ తేది దేవుని చిత్త ప్రకారం సువార్త యాత్రలో లండన్ మహానగరాన్ని దర్శించాము. మేము ముగ్గురం యాత్రికులం నాతోపాటు డా॥ ఇమ్మానుయేలు, సింగరు-పాస్టరు యేసుపాదాలు బయలు దేరాము. అనేక ప్రాంతాలు పర్యటించాము. ఈ ట్రిప్‌నంతటిని రెవ. డా॥ పి. డి. ఇమ్మానుయేలు సిద్దం చేశాడు. చిన్నతనంలో ఇమ్మానుయేలు నా స్టూడెంట్. దేవుడు తన దాసుణ్ణి ఎంతగానో ఆశీర్వదించాడు. బెంగుళూరులో నివాసముంటూ కర్నాటక, ఆంధ్రలో అనేక సంఘాలు నెలకొల్పారు. ఇమ్మానుయేలు కోసం మా పాఠకులంతా ప్రార్థించాలని కోరుతున్నాను. ప్రయాణపు టికెటింగ్ ఏర్పాట్లలో షరీఫ్ ట్రావెల్స్ జి. యం శ్రీమతి మధులత మాకెంతో సాయపడ్డారు. సోదరికి మా ప్రత్యేక వందనాలు. ఎమిరేట్స్ విమానంలో ప్రయాణించిన మేము లండన్‌లో దిగాక, సోదరులు డా॥ డానియేల్ మమ్ముల్ను సాదరంగా స్వాగతించారు. వారింట్లో వారు మాయెడల చూపిన ప్రేమకు మా ప్రత్యేక వందనాలు. ఆ తరువాత బ్రదర్ అనిల్ రెడ్డి గారు మమ్మును చేర్చుకున్నారు. ఎంతో ఆదరించారు, అనేక ప్రాంతాలకు సేవార్థమై మా ప్రయాణాలన్నీ వారే చూచుకున్నారు. విశేషించి ప్రియ దైవసేవకులు బ్రదర్ జేబెజ్ డేవిడ్ మమ్ములను లండన్‌కు ఆహ్వానించారు. స్థానిక సంఘం 'క్రైస్తవ విశ్వాసులు సహవాసం'లో ప్రత్యేక కూటములు ఏర్పాటు చేయటమే కాకుండా, అనేక ఇతర ప్రాంతాలలో కూడా ఈ సభలు ఏర్పాటు చేశారు. ఈ దైవసేవకునికున్న దర్శనం. భారం, విశాల హృదయం కోసం దేవునికి స్తుతులు సమర్పిస్తున్నాము. మమ్మును వారి కుటుంబంలో భాగమని భావించారు. ఈ ప్రియ దైవసేవకుడు, తన కుటుంబం కోసం ఈ ప్రాంతంలో ప్రభువు నిలుపుకున్న సాక్ష్యం ప్రియ విశ్వాసులకోసం ప్రార్థించాలని మా పాఠకులను కోరుతున్నాము.



మా ఈ సేవా పరిచర్య సుమారు 18 రోజుల పాటు సాగింది. సుమారు 28 స్థలాలను దర్శించాము. బ్రదర్ బి.సి మాధవ్, డా॥ శాంసన్ బర్మింగ్‌హాంలో సోదరులు నాజర్, అజిత, సోదరి శారామలాకి, డా॥ ఎడ్విన్ ఆటన్, పా॥ బిల్‌మిల్లర్ తదితరులు మమ్మును ప్రేమతో చూచుకున్నారు.

దేవుడు మా ద్వారా జరిగించిన సేవద్వారా అనేకమంది తమ విశ్వాస జీవితంలో ఉజ్జీవింపబడ్డామని సాక్ష్యమిచ్చారు. యు. కెలో విత్తబడిన వాక్యం నూరంతలుగా ప్రజలు హృదయాల్లో ఫలించేట్టు మనమంతా ప్రార్థిద్దాము.

తిరుగు ప్రయాణంలో జులై 28 న దుబాయ్‌లో దిగాము. సోదరులు శాంసన్ మమ్మును ప్రేమతో స్వాగతించారు. ఇండియానుండి స్పందన సంపాదకులు డా॥ దేవ మాతో కలిశారు. ముగ్గురు యాత్రికులం నలుగురు మయ్యాము. మేము నలుగురుమయినా సోదరులు శాంసన్ గారు మమ్మును ప్రేమతో, వారింట్లో చేర్చుకున్నారు. శ్రీమతి శాంసన్ మాకు ఎంతో చక్కని ఆతిథ్యమిచ్చారు. నా స్వంత కుమార్తెవలె నాకు పరిచర్య చేసింది. సేవలో వినియోగించటానికి నాకో లాప్‌టాప్ కంప్యూటరు, టి.వి ప్రోగ్రాములు చేయటానికి ఓ చిన్న వీడియో కెమెరా బహుకరించారు. షార్జా తెలుగు క్రైస్తవ సంఘంలో ప్రత్యేక సభలు ఏర్పాటు చేశారు. ఈ సంఘకాపరి పా॥ఫ్రాన్సిస్, సెక్రటరి సోదరులు జోసఫ్. సోదరులు శాంసన్ గారు ఎంతో చక్కగా సభలు నిర్వహించారు. అనేకమంది తెలుగు ప్రజలు హాజరయి ఎంతగానో దీవించబడ్డామని సాక్ష్యమిచ్చారు. సమయాభావం వల్ల ఇంకా అనేకమందికి వద్దకు వెళ్లాలని ఆశించినా వీలుకాక పోయింది. ఈ సభలలో నాతో పాటు డా॥ దేవ, డా॥ ఇమ్మానుయేలు దేవుని వాక్యాన్ని ప్రకటించగా పాస్టర్ యేసుపాదాలు పాటలు పాడి ప్రభువును మహిమ పరిచారు. నా ప్రియసోదరుడు బాబు గంటాను కలిసి, తెలుగు ప్రజలకు చేయవలసిన అనేక సేవా కార్యక్రమాల గురించి చర్చించాము. గల్ఫ్‌లో ఉన్న తెలుగువారి కోసమని యెషయా గ్రంథవ్యాఖ్యానాలు చేయబడుతున్నాయి. బైబిలు సంతటినీ చిన్న, చిన్న కథల రూపంలో పామరులు సహితం సులభంగా అర్థం చేసుకోనేట్టు వీడియోలో రికార్డు చేస్తున్నాము ఇవి చూచిన విశ్వాసులు ఇతరులకు సులభంగా అర్థమయ్యేటట్లు చెప్పి వారిని ప్రభువు చెంతకు నడిపించాలని ఉద్దేశ్యం.

డా॥ దేవ మరో రెండు, మూడు సంఘాలను దర్శించి వాక్యపరిచర్య చేయటానికి ప్రభువు కృపచూపారు. దుబాయ్ తెలుగు క్రైస్తవ సంఘంలో పాస్టర్ శ్యాంబాబు గారు, సోదరులు షాలేంబాబు గారు, సోదరులు శశికిరణ్ గారు సోదరుణ్ని ప్రేమతో ఆహ్వానించి ఆతిథ్యమిచ్చారు. పాస్టర్ విన్సెంట్ తిమోతిగారు అబుదబిలో ఏర్పాటు చేసిన ఫ్యామిలి కాన్ఫరెన్సులో వాక్యాన్నందించారు. కుటుంబాలుగా ఎంతో దీవించబడ్డామని విశ్వాసులు సాక్ష్యమిచ్చారు. మరో వారం ఆరాధనలో బెరాకా ప్రార్థన మందిరంలో వాక్యపరిచర్య చేశారు. సోదరులు తాతారావు గారు, సోదరి మేరీ గ్రేస్ కుటుంబ సభ్యులు ఎంతో ప్రేమించి చక్కని ఆతిథ్యమిచ్చారు. సంఘ విశ్వాసులు ఎందరో వాక్య పరిచర్య ద్వారా దీవించబడ్డామని, ఉజ్జీవింప బడ్డామని సాక్ష్యమిచ్చారు. విత్తబడిన వాక్యం ఫలించేలా ప్రార్థించాలని, ప్రభువు తన నామ మహిమార్థమై ఇక్కడ నిలుపుకున్న సాక్ష్యం విశ్వాసుల పక్షంగా విజ్ఞాపన చేయాలని పాఠకులు ప్రార్థించాలని కోరుతున్నాము.

ప్రభువు సేవలో మీ సంపాదకులు

**ఆచార్య ఆరార్కే మూర్తి, డా॥ దేవసహాయం దండల**



# స్పందన - ప్రతి స్పందన

## ఆత్మీయ జీవితం

మీరు చేయుచున్న ప్రతి కార్య క్రమమును మన దేవుడు బహుగా ఆశీర్వాదించవలెనని ప్రార్థించుచున్నాము. స్పందన పత్రిక ద్వారా మా ఆత్మీయ జీవితం ఎదుగదల కొరకు ప్రార్థించగలరు. **కె.పి. దేవరాజు, కడప**

## ప్రభువు కృపలో

మీరు చేస్తున్న స్పందన టి.వి. మరియు పత్రిక పరిచర్యలు ద్వారా మా లాంటి వారి జీవితాలకు ప్రభువు కృపలో మరియు ఆత్మీయంగా ఎదుగుటకు ఫలాభివృద్ధి పొందుటకు ఎంతో దోహదపడుచున్నవి. మా కుమార్తె కరుణశ్రీ కొరకు ప్రార్థించగలరు.

**రామచంద్రరెడ్డి, సోమవరం**

## మంచి సందేశాలు

మీ ప్రార్థన బలముతోను, దేవుని ఆశీస్సులతోను, స్పందన నడిపించు దైవ సందేశములతోను నేను, నా కుటుంబము క్రీస్తునందు సంతోషంగా ఉన్నాయి.

**డి. సామ్యూల్, పిల్లిపాట్**

## మనుష్యుల మనస్సులను

స్పందన కార్యక్రమాలు చాలా బాగున్నాయి. మనుష్యుల మనస్సులను స్పందించే విధముగా మీ స్పందన వుంది. దేవునికి స్తోత్రములు.

**జె.డి. థామస్. తిరుపతి**

## ప్రశ్న సమాధానం

ప్రతినెల స్పందన మాసపత్రిక మాకు అందుచున్నది. దైవసేవకులు ఆరార్కేగారు, డా॥ దేవసహాయంగారు వ్రాసిన దైవవాక్యాలు ఎంతో ఆత్మీయంగా ఉంటున్నాయి. "నిచ్చెన" ఈ మాసపు ప్రసంగము ఎంతో ఆసక్తిగా ఉన్నది. నిజమే ఆరార్కే తండ్రిగారు వేసిన ప్రశ్న! ఒక్క ప్రశ్న నన్ను అడిగినారు. దానికి జవాబు నా వద్ద ఉండాలని తండ్రిని ప్రార్థించుచున్నాను.

**దోరతి జయపాల్, నిజామాబాద్.**

## క్రీస్తునందు సంతోషంగా

మీ టి.వి. ప్రోగ్రామ్‌లు క్రమంగా చూస్తూ ఎన్నో ఆత్మీయమేలులు పొందుకొనుచున్నాము. మీ స్పందన పత్రిక ద్వారా ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలు తెలుసుకుంటున్నాము. మీ స్పందన పరిచర్య దినాదినాభివృద్ధి చెందాలని అనుదినము ప్రార్థిస్తున్నాము.

**బి. మేరి అరుణ, విజయవాడ.**

## బైబిలు పరిజ్ఞానం

స్పందన పత్రిక ప్రతి ఒక్కరి మనస్సులను స్పందింప చేస్తూ ఎంతోమంది మారు మనస్సు పొందుటకు సహాయంగా వున్నది. పత్రికలో విషయాలు ఎంతోమంది జీవితాలకు మార్గదర్శకంగా వున్నాయి. పత్రికలో గళ్ళ నుడి కట్టు వలన బైబిలు విషయ పరిజ్ఞానం పెరుగుతుంది. మనందరికీ క్రీస్తునందు సంతోషంగా ఉండును గాక.

**శ్రావణి విజయవాడ**

# స్వాతంత్ర్యం

భారత జాతి స్వాతంత్ర్యాన్ని పొంది 61 సం॥రాలు అయింది. స్వాతంత్ర్యం అనేది మానవులకు గొప్ప ఆశీర్వాదం. దాస్యమనేది శాపం. ఆదాము హవ్వలకు పూర్తి స్వాతంత్ర్యమిచ్చాడు దేవుడు. కాని వారు పాపం చేసి తమ స్వాతంత్ర్యాన్ని పోగొట్టుకున్నారు. సైతానీయ ప్రభావాలకు లోనై పాపానికి దాసులైపోయారు. పతనమైపోయారు. అది ఘోర పతనం. వారు బహిష్కృతులు. వారు నరకం వైపు నడక ప్రారంభించారు వారికి స్వతంత్ర్యం లేదు. సైతాను చెప్పినట్టు చేశారు. సైతానుకు బానిసలైపోయారు. పరదైశును పోగొట్టుకొన్నారు. ఈ మానవుడి అధోముఖ ప్రయాణంలో యేసుప్రభువు ప్రవేశించి వారి మార్గాన్ని మార్చాడు. వారు పరలోక దిశగా ప్రయాణం చేయగలరు. యేసు వారి విమోచకుడు. పోయిన పరదైసు మరలా దొరికింది. ఆదాము హవ్వలు పాపం చేయక పూర్వం వారికి ఉన్న స్థితికంటే విమోచింప బడిన వారి స్థితి ఎంతో ఉన్నతమైనది. ఈ రోజున భారతీయ క్రైస్తవులు తమకున్న ఆధ్యాత్మిక స్వాతంత్ర్యాన్ని వెల్లడించాలి దేవుని రాజ్యాన్ని ప్రకటించాలి. రక్షణ సువార్తనే కాదు రాజ్య సువార్తను కూడా ప్రకటించాలి. ఇహలోక రాజ్యాల కొరకు ప్రార్థించాలి గాని వాటి పాపాలను సమర్థించ కూడదు. బాప్తిస్మకుడైన యోహాను సత్యం కోసం నిలిచినందుకు అతని తల ఎగిరిపోయింది. హతసాక్షులు గొప్ప విజేతలు. కాని ఈ రోజున హతసాక్షుల మాట అలా ఉంచి సాక్షాన్ని హతం చేసుకొనేవారు బయలుదేరారు. మన నినాదం ఇదే. ఎస్తేరు చెప్పిన మాట "నేను నశిస్తే నశిస్తాను. నా జాతి రక్షింపబడాలి". క్రీస్తునందు స్వాతంత్ర్య వాయువులు పీల్చుకోండి. మనుషులకు బానిసలు కాకండి. ఈ స్వాతంత్ర్యదినాన ఈ దేశానికి ఇది మా హెచ్చరిక. దైవాశీసులు !

క్రీస్తు నందు భవదీయుడు

మీ **ఆరార్కె మూర్తి**




స్వాతంత్ర్యమే మా జన్మహక్కు అని చాటండి అనేది రాజకీయ నినాదం. లోకమంతటా రాజకీయ స్వాతంత్ర్యం కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి. అందాకా ఎందుకు మన భారత దేశం పరాయి ప్రభుత్వం క్రింద ఎంతో నలిగి పోయింది. బ్రిటిషువారు రాజకీయమైన ఒత్తిడిని బట్టి గత్యంతరం లేక ఎట్టకేలకు ఇదిగో మీ స్వాతంత్ర్యం, ఇస్తున్నాం, తీసుకోండి అన్నారు. తీసుకున్నాం, బాగానే ఉంది కాని అది రాజకీయ స్వాతంత్ర్యం. అసలు స్వాతంత్ర్యం అనేది ఒకరు ఇస్తే తీసుకొనేది కాదు. నీవు స్వతంత్రుడవైపోవాలి. ఎవరో ఇచ్చిన స్వాతంత్ర్యం నీవు పోగొట్టుకోవచ్చు. కాని నీవు స్వతంత్రడవైతే నీ స్వాతంత్ర్యాన్ని ఎవరూ అపహరించలేరు. ఇదే మాట గాంధీ మహాత్ముడు అన్నారు. కాని యేసుప్రభువు ఏమన్నాడు. మీరు నా శిష్యులైతే సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యం మిమ్మల్ను స్వతంత్రుల్ని చేస్తుంది. యోహాను 8:32. మేము బారతీయులం, స్వతంత్రులం అని చెప్పుకోవడానికి ఎందులో మనం స్వతంత్రులం. అనేకులు దారిద్ర్యానికి దుర్వ్యసనాలకు అసూయ కార్పణ్యావేశాలకు బానిసలుగా ఉన్నారు. నాయకులే తమ వ్యక్తిగత జీవితంలో పాపానికి బానిసలైనవారు ఉన్నారు గనుక ఏది స్వాతంత్ర్యం. ఈ సత్యాన్ని వెల్లడించడానికే అపొస్తలుడైన పౌలు ఫిలేమోనుకు పత్రిక వ్రాసాడు. ఒనేసిము అనేవాడు బానిస. స్వేచ్ఛలేదు. యజమాని చెప్పుచేతలలో ఉండాలి. వాడు తనను కొట్టినా, చంపినా ఏమనకూడదు. భరించలేక పోయాడు. స్వతంత్రాన్ని కోరి పారిపోయాడు. కొన్ని రోజులు అటూ ఇటూ తిరిగాడు. తినడానికి తిండిలేదు.

కట్టుకోవడానికి బట్టలేదు. పలకరించేవారు లేరు. ఎవరు చేర్చుకోవడం లేదు ఏడ్చాడు, అఘోరించాడు. ఫిలేమోను దగ్గర ఉన్నప్పుడు ఆ రోజులే బాగున్నాయి అని తలపోస్తూ వీదిన పోతున్నాడు. అక్కడ ఒక వ్యక్తి కనిపించాడు. ఆయన ఎవరు ! సంకెళ్ళలో ఉన్న అపొస్తులుడైన పౌలు. పౌలు అంటున్నాడు నేను స్వతంత్రుడ్నే ! ఈ సంకెళ్ళు నా స్వతంత్ర్యాన్ని తొలగించలేవు. ఒనేసిముకు బుర్ర తిరిగిపోయింది. తాను సంకెళ్ళలో లేడు కాని మునుపటి రోజులే బాగున్నాయనిపించింది. అప్పుడైతే యజమాని వేళకు అన్నం పెట్టేవాడు, బట్టలిచ్చేవాడు. ఒక విదంగా హాయిగా బ్రతికేవాడ్ని అనుకున్నాడు.

మన సంగతేమిటి ! బ్రిటీష ప్రభుత్వం ఉన్నప్పుడు ఉన్నవారు ఇప్పటికీ బ్రతికి ఉన్నారు. వారు అంటున్నారు ఆ రోజులే బాగాన్నాయి, హాయిగా బ్రతికేవాళ్లం. ఇదెక్కడి స్వాతంత్ర్యంరా బాబు ? కొట్టుకు చస్తున్నాం. న్యూస్ పేపరులో అన్ని ఇవే వార్తలు, ఎక్కడుంది స్వాతంత్ర్యం. యేసు శిష్యులు సత్యాన్ని గ్రహిస్తారు. ఆ సత్యం వారిని స్వతంత్రుల్ను చేయాలి. రాజకీయ స్వాతంత్ర్యం కానే కాదు. అది పోవచ్చు, పోగొట్టుకోవచ్చు.

నేనొక మాట చెబుతాను యేసు మనల్ని స్వతంత్రుల్ని చేసాడు గాని, ఇదిగో స్వాతంత్ర్యం అని చేతిలో పెట్టలేదు. నూతన జన్మ ఇచ్చాడు అది సహజమైన స్వాతంత్ర్యం. అదే స్వాతంత్ర్యాన్ని క్రైస్తవ బారతీయులు ఎలుగెత్తి చాటాలి. మనకు స్వాతంత్ర్యం ఉన్నదని అనుకొంటున్నాం. కాని మనం స్వాతంత్రులమా !

దీనికి జవాబు ఒకటే .... క్రీస్తునందలి స్వాతంత్రం ధర్మశాస్త్రాన్ని మించి నీ చేత సత్కార్యాలను చేయిస్తుంది. ఒత్తిడిని బట్టికాదు సహజమైన స్వాతంత్ర్యం. పళ్ళబింకంతో చేసేది కాదు. అది సహజాతీతం. ఇది అసలు స్వాతంత్ర్యం. క్రీస్తునందు స్వాతంత్ర్యం మన నూతన జన్మ హక్కు అని చాటుదాం. ఇంతే సంగతులు ఆమేన్.




చాలామంది తాము స్వతంత్రులు కారని గుర్తించటం లేదు. కొందరు త్రాగుడుకు బానిసలై వున్నారు. వారికి అది మంచిది కాదని తెలుసు. దాని వలన ఆరోగ్యం క్షీణిస్తుంది. డబ్బు వృధా అవుతుందని కూడా తెలుసు. దాని విషయంలో సిగ్గుపడతారు. ఆ దురలవాటును మానుకోవాలనుకుంటారు. అయినా ప్రయోజనం శూన్యం. ఎందుకంటే మత్తుపానీయం త్రాగకపోతే బ్రతకలేమన్నంతగా ఆ దురభ్యాసానికి బానిసలైపోయారు. కొందరు. త్వరగా కోపపడతారు. ఏదైనా చెయ్యరాని పనిచేసి తరువాత విచారపడతారు. వారు అలాంటి స్వభావంతో పుట్టారు గనుక దానికి విడుదలే లేదని భావిస్తారు. దీనంతటికి వివరణ ఏమిటి ?

యోహాను 8:34లో "పాపం చేసేవాడు పాపానికి బానిస" నీవు కూడా ఏదో ఒక చెడుకు బానిసవు అని నిజాయితీతో ఒప్పుకోగలవా ? ఈవిధంగా నిరాశ నిస్పృహలలో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు దేవుని కుమారుడైన యేసు తన దివ్య సందేశం వినిపిస్తున్నాడు." కుమారుడు మిమ్మును విడుదలచేస్తే మీరు నిజంగా విడుదల పొందినవారై వుంటారు ? యోహాను 8:36

యేసుక్రీస్తు లోక కళ్యాణార్థమై మానవ జాతి కంతటికీ స్వతంత్ర్యం తెచ్చిపెట్టిన రక్షకుడు. యేసు పాపులను పాపము నుండి విడిపించి స్వతంత్రులను చేయటానికి వచ్చాడు. పాపము

నుండి విడిపించబడిన వాడు నీతికి దాసుడవుతాడు. అనగా వాడు దేవుని దాసుడు లేక దేవుని మనిషి. ఈ విమోచనా ఫలం వాడిలో పరిశుద్ధతయే ! వాని లక్ష్యం, గురి, నిత్య జీవమే ! ఆయన మాట విని ఆయన్ను విశ్వసించినవాడు ఆయన శిష్యుడవుతాడు. ఆధ్యాత్మిక స్వాతంత్ర్యన్ని యేసు వలన పొందిన వాడవు తాడు. (యోహాను 8:32) గలతి 5:1. 2కొరింథీ 3:17 మానవుడు కేవలం లౌకికపరమైన స్వాతంత్ర్యాలతోనే సంబరపడి తృప్తి చెందక ఆధ్యాత్మిక విడుదల పొంది దేవుని జ్ఞానాన్ని, పరిశుద్ధతను, విమోచనను పొంది ప్రభువు నందు ఆనందించడం మేలు. ఇదే నిజమైన స్వాతంత్ర్యం

అబ్రహాము సంతానమునకు గల పాత నిబంధన వాగ్ధానములకున్న బలమును బట్టి యూదులు స్వాతంత్ర్యమును కలిగియున్నామని తలంచుచుంటారు. అంత మాత్రమే గాక దేశములపై ఆధిపత్యము కూడా తమదైనట్లు తలస్తూ వుంటారు.

ఈజిప్టు, బబులోను, సిరియా దేశాలలో బరువైన కాడుల క్రింది కఠినదాస్యము చేసి బాధనను భవించినా వారు చెరగొని పోబడనట్లు భావించారు.

వారిని అణచివేసిన వారిని యజమానులుగా ఏ మాత్రం అంగీకరించరు. అవి తప్పని సరి పరిస్థితులేగాని వాటిలో పోరాడి తమ స్వతంత్రపు హక్కును కాపాడుకున్నవారుగా చెప్పుకుంటారు.

"నీవు నన్ను బానిసగ చేయలేదు. నీవు సన్నుతింపబడును గాక !'' ఈ మాట చెప్పుచూ వుంటారు. అబ్రహాము సంతానానికి చెందిన ప్రతివాడు స్థాయి తక్కువ కూలిపని చేయువాడు కూడా రాజునని అనుకుంటాడు. అయితే యేసు వారికి స్పష్టమైన ఉత్తరమిచ్చి వారి భావనను త్రోసి పుచ్చాడు. మనుష్యుడు వారసత్వం వలన వచ్చు దీవెనను భక్తి గర్వము వలన శాపముగా మార్చుకొనునని యేసు సూచించారు. అంతేగాక ఉన్నతమైన స్వాతంత్ర్యమును కలిగియుండుటకు ద్వారమును తెరిచారు.


ఏది ఏమైనప్పటికి యేసు మాటలలోని భావమును కొట్టివేయుటకు యూదులు ప్రయత్నించారు. సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానం కలిగియుండి, ఆయన బోధలయందు లక్ష్యముంచుటయే స్వాతంత్ర్యాలనొందుటకు, పాపదాస్యము నుండి విడుదల పొందుటకు ఏకైక మార్గమని గుర్తించి చెప్పబడుచున్నది.

ఇలాగు స్వాతంత్ర్యము పొందిన ప్రతి విశ్వాసి యూదులవలె కాక ఆత్మీయ గర్వము విడిచి కేవలము ప్రభువునందే అతిశయిస్తూ ప్రార్థన, ఐక్యత, వినయము, త్యాగము, శ్రద్ధ వీటిని బట్టి మన స్వాతంత్ర్యానికి కారణమైన దాసుని స్వరూపాలు ధరించినవానికి (1 కొరింథీ 7:21,24) నమ్మకమైన వారముగా సాగిపోదాము. దేవునికి స్తోత్రం !!!

బాల స్పందన

# అంకుల్, నన్ను క్షమిస్తారా ?





**రవి** ...చూడు, రాజు వచ్చి గేటు దగ్గర్నుండి పిలుస్తున్నాడు! త్వరగా మాట్లాడి ఆటకి రమ్మంటే మా నాన్న గారు ఊరుకోరు, అని చెప్పి పంపించేయి, అంటూ పిలిచారు రవి తండ్రి! తండ్రి చెప్పిన మాటకు విధేయతగా వుండేవాడు రవి.

ఇలా చాలాసార్లు జరగడంతో రవి తండ్రిపై దుష్ప్రచారం చేస్తూ వుండే వాడు రాజు. స్కూల్లో కూడా రాజును గేలిచేస్తూ రకరకాల నిక్‌నేమ్స్‌తో ఏడిపిస్తూ వుండేవాడు. రవి చాలా మానసికంగా కృంగిపోతూ.. తండ్రితో తన భాదను చెప్పుకొని బాదపడేవాడు. వారింట్లో రాజుకోసం క్రమంగా ప్రార్థించేవారు.

రవి తండ్రి గురించి అయ్యో! ఇతను యింత వేషదారా? చాలా మంచివాడు అనుకునే వాళ్ళం అని రాజు మాటల్ని బట్టి రవి కుటుంబానికి తెలిసిన వారంతా నమ్మేవారు.

అయితే దేవుని కృపవలన రాజు ఒక సువార్త సభలో యేసు ప్రభువును రక్షకునిగా అంగీకరించి తను చేసిన తప్పిదాలన్నీ ప్రభువు దగ్గరే కాకుండా మనుష్యుల దగ్గర కూడా ఒప్పుకోవాలన్న తలంపుతో రవి వాళ్ళింటికి వచ్చాడు.

అంకుల్ మిమ్మల్ని చాలా బాధపెట్టాను. చాలా దుష్ప్రచారం చేసాను. నిజమే! నేను మిమ్మల్ని క్షమించమనగానే మీరు నన్ను చాలా ప్రేమతో క్షమించారు. మీకొచ్చిన చెడ్డ పేరును నేను తీయగలనా? నా వలనే యిదంతా జరిగింది అని భోరున ఏడ్వసాగాడు రాజు.

నేను అందరి దగ్గరికి వెళ్ళి మీగురించి మీరు మంచివారని చెప్తానండి అన్నాడు.

లేదు బాబు... అది చాలా కష్టం. యికముందైనా మనం ఎవరి గురించి చెడుగా మాట్లాడకూడదు. అంటూ కొన్ని పక్షి ఈకలు నిండిన సంచిని రాజు చేతికిచ్చి వారింటి వెనుక వున్న కొండపైనుంచి ఆ ఈకల్ని పడేసి తర్వాత అవన్ని ఏరి పట్రామన్నాడు అంకుల్. రాజు తీసుకొని కొండ మీదకు వెళ్ళి వాటిని ఆ ఈకలన్నీ పడేసాడు గాని గాలికి ఎగిరిపోయి ఆ పక్షి ఈకలలో ఒక్కటి కూడా తిరిగి ఏరడానికి అక్కడ కనిపించలేదు. రాజుకు దుఃఖం ఆగలేదు.

అంకుల్ నన్ను క్షమించండి. నేనెంత తిరిగి అందరికి చెప్పినా వ్యర్థమని నాకిప్పుడు అర్థమైంది.

పర్లేదు బాబూ నిన్ను మార్చగలిగిన దేవుని శక్తే సమస్తం చక్కపరచగలదు అంటూ రాజుని సముదాయించాడు అంకుల్.

ప్రియ బాలలూ : మనం మాట్లాడే ప్రతిమాటకు మనం లెక్క అప్పగించాలి. కీర్తన 34:10 లో కపటమైన మాటలు, చెడ్డమాటలు పలుక కుండా వుంటే జీవిత కాలమంతా క్షేమంగా బ్రతుకుతాం అంటున్నాడు దేవుడు. కాబట్టి మనం మన నోటిఫలం చేత నెమ్మదిగా జీవిస్తాం. దేవుడు మనందర్ని అట్టి రీతిగా దీవించును గాక !



## శుభవార్త ఛానల్‌లో



### స్పందన ఆధ్యాత్మిక కార్యక్రమాలు

శుభవార్త ఛానల్‌లో ప్రసారమయ్యే "స్పందన" ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షించి వారు ఎలా దీవించబడుతున్నారో ఉత్తరాలు రాస్తున్నారు. వందలాది ఫోన్ కాల్స్ ప్రార్థనాసాయం కోరుతూ వస్తున్నాయి. ఈ కార్యక్రమాల ద్వారా అనేకులు ప్రభువును వ్యక్తిగత రక్షకునిగా అంగీకరిస్తున్నామని తెలియజేస్తున్నారు. **దేవునికి స్తోత్రాలు!**

ఈ కార్యక్రమాలు ఎంతో వ్యయప్రయాసలతో కూడినవి. నెలకు సుమారుగా **50 వేల రూపాయలు** ఇందుకోసం ఖర్చవుతున్నాయి. మా స్పందన పాఠకులు ఈ కార్యక్రమాల కోసం భారంగా ప్రార్థించాలని కోరుతున్నాము. పాఠకులలో ఎవరయినా మీ పేరు మీద గాని, మీరు ప్రేమించే మీ వారి పేరుమీద గాని ఈ కార్యక్రమాలను ప్రసారం చేయాలని ఆశిస్తే ఈరోజే మాకు రాయండి. **ఓ కార్యక్రమానికి సుమారుగా 10 వేల రూపాయలు ఖర్చవుతుంది.** ప్రార్థించండి, ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే కనీసం ఓ కార్యక్రమానికయినా మీరు స్పాన్సర్ చేయండి. ఈ పరిచర్యలోని సమృద్ధి ఆశీర్వాదాలలో మీరు పాలిభాగస్తులు కండి. - ఎడిటర్



# బైబిల్‌లోని పేర్లు

## -వాటి అర్థాలు

**అజీయేలు** = *దేవుడు బలపరచును. దేవుని మందిరములో స్వరమండలము వాయించినవారిలో ఒక లేవీయుడు – 1 దిన 15:20*

**అజ్రీకాము** = *సహాయము కలిగెను. (1) దావీదు సంతతివాడైన నెయర్యా కుమారులలో ఒకడు – 1 దిన 3:23 (2) రాజైన సౌలు సంతతివారిలో ఒకడు – 1 దిన 8:39, 9:44 (3) మెరారీ వంశస్థులలో ఒకడు – 1 దిన 9:14, నెహె 11:15 (4) రాజైన ఆహాబు సభాముఖ్యులలోనొకడు – 2 దిన 28:7*

**అజ్రీకేలు** = *దేవుడు నాకు సహాయకుడే. (1) మనష్షే గోత్రికులలో ఒక పెద్ద – 1 దిన 5:24 (2) దావీదు ఏలుబడి యందలి ఒక అధికారి తండ్రి – 1 దిన 27:19 (3) ప్రవక్తయైన యిర్మీయా కాలమందలి ఒక అధిపతి తండ్రి – యిర్మీయా 36:26*

**అజూబా** = *విడువబడినది. (1) యూదారాజైన యెహోషాపాతు తల్లి – 1 రాజు 22:42ప 2 దిన 20:31 (2) హెస్రోను కుమారుడైన కాలేబు భార్య – 1 దిన 2:18, 19*

**అజ్జూరు** = *సహాయకరము. (1) నెహెమ్యా కాలమున నిబంధనకు ముద్రవేసినవారిలో ఒకడు – నెహె 10:17 (2) గిద్యోనీయుడైన హనన్యా తండ్రి – యిర్మీ 28:1.*

**అజ్బూకు** = *క్షమాపణ; యెరూషలేము గోడలను బాగుచేయుటకు సహాయము చేసిన ఒకని తండ్రి – నెహె 3:16*

**అజేకా** = *కంచె వేయబడిన స్థలము; లేదా క్రొత్త ద్రాక్షతోట. యూదాగోత్ర స్వాస్థ్యమందలి ఒక పట్టణము – యెహో 10:10,11; 15:33–35; 1 సమూ 17:1; 2 దిన 11:6–9; నెహె 11:30; యిర్మీ 34:6–7*

**అజోతు** = *కోట లేక దుర్గము; లేక నేను పాడుచేసెదను. అష్డోదు పట్టణము – అ.కా. 8:40*

**అజోరు** = *సహాయకుడు. యేసు వంశావళిలో ఉన్నవారిలో ఒకడు. మత్త 1:13,14*

**అటారా** = *కిరీటము, లేక భూషణము. యూదా వంశస్థుడైన యెరహ్మెయేలు భార్య – 1 దిన 2:26*

**అటేరు** = *అటేరు, చూడుము.*

**అతల్యా** = *యెహోవా బోధపరచేది, లేక యెహోవా యొక్క అనుకూల సహాయము. యూదా రాజైన యెహోరాము భార్య ఇశ్రాయేలురాజైన ఒమ్రికుమార్తె; 2 రాజు 8:26; 11:1, 2, 3, 13, 20; 2 దిన 22:2, 10, 11, 12; 23:12, 21; 24 : 6*

**అత్తయి** = సమయోచితమైన సహాయము. *(1) యూదావంశస్థులలో ఒకడు – 1 దిన 2:35, 36 (2) సిక్లగులో దావీదు వద్దకు చేరిన గాదీయుడు – 1 దిన 12:11 (3) రెహబాము కుమారులలో ఒకడు – 2 దిన 11:20*

**అత్తలయ** = సాధువైన తండ్రి. *పంఫూలియ దేశమందలి ఒక రేవుపట్టణము – అ.కా. 14:25*

**అతాకు** = అనుకూల సమయము, లేక బస. *యూదా గోత్రస్వాస్థమందలి ఒక పట్టణము – 1 సమూ 30:30*

**అతాయా** = యెహోవాయే సహాయుడు, లేక యెహోవా అనుకూలమైన సహాయము. *యూదులు చెరపట్టబడిన తరువాత యెరూషలేములో నివసించిన యూదులలో ఒకడు – నెహె 11:4*

**అతారోతు** = కిరీటములు. *యొర్దానునది తూర్పు దిక్కున నుండిన ఒక పట్టణము – సంఖ్యా 32:3, 34–35; యెహో 16:2–3, 7*

**అతారోతుఅద్దారు** = మహిమగల కిరీటములు. *ఎఫ్రాయిము గోత్రస్థానమందలి ఒక పట్టణము – యెహో 16:5, 18:13*

**అత్లాయి** = నా అనుకూలమైన సహాయము. *అన్య స్త్రీని పెండ్లిచేసికొనియున్న ఒక యూదుడు – ఎజ్రా 10:28*

**అతోరోతీయులు** = *అతారోతు కాపురస్థులు – 1దిన 2:54*

**అత్రోతుషోపాను** = అపహరింపబడిన కిరీటములు. *గాదు గోత్రస్థానములోని ఒక పట్టణము – సంఖ్యా 32:34–35*

**అదల్యా** = *యూదులను చంపనుద్దేశించిన హామాను కుమారులలో నొకడు – ఎస్తే 9:9*

**అద్బయేలు** = దేవుడు శిక్షించును. *ఇష్మాయేలు కుమారులలో నొకడు – ఆది 25:13; 1 దిన 1:29*

**అద్రముత్తియ** = *చిన్న ఆసియాలోని ఒక రేవు పట్టణము – అ.కా. 27:2*

**అద్రమ్మెలెకు** = మహిమగల రాజు. *(1) ఒక ఫలాని జాతివారి దేవత పేరు – 2 రాజు 17:31 (2) అష్షూరు రాజైన సన్హెరీబు కుమారుడు – 2 రాజు 19:37; యెష 37:38*

**అద్లయి** = న్యాయము. *దావీదు ఏలుబడియందు పశువుల కాపరియైన షాపాతు తండ్రి – 1 దిన 27:29*

# వివాహవేదిక



## వరుని కోసం...

1. 24 సం॥ వయస్సు కలిగి B.A., B.Ed., చదివి 4'11" ఎత్తు తూ॥గో॥ జిల్లాలో పిఠాపురంలో ఉన్న క్రిష్టియన్ వధువుకు. 30సం॥లోపు ఉద్యోగస్తుడు, మంచి కుటుంబం కలిగిన వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నెంబర్ – **SVV-M-200**
2. కొయంబత్తూర్‌లో ప్రాజెక్టు ఇంజనీర్‌గా పనిచేస్తూ నెలకు రూ. 15వేలు జీతం, 28 సం॥ వయస్సు 5'5" ఎత్తు కలిగి విశాఖపట్నంలో ఉన్న బాప్టిస్టు సంఘమునకు చెందిన వధువుకు బాప్టిస్టు సంఘమునకు చెందిన 32 సం॥లోపు వయసు కలిగి 5'5" ఎత్తు వున్న డాక్టర్ లేదా ఇంజనీరింగ్ వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నెంబర్ – **SVV-M-202**
3. సొంత క్లినిక్ (ఫిజియో థెరిపిస్ట్) నడిపిస్తున్న 29 సం॥లు వయస్సు 5' అడుగుల ఎత్తు కలిగి విశాఖపట్నంలో నివసిస్తున్న బాప్టిస్టు సంఘమునకు చెందిన వధువుకు బాప్టిస్టు సంఘానికి చెందిన 32 సం॥లోపు వయసు కలిగి 5'5" ఎత్తు వున్న డాక్టర్ లేదా ఇంజనీరింగ్ వరుడు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-M-203**

## వధువు కోసం...

4. చెన్నైలోని CST Ramboll Consulting Eng. lit. లో పనిచేస్తూ సంవత్సరానికి 4.5 లక్షలు జీతము, 5'8" ఎత్తు, తెలుపు రంగులో వున్న 31 సం॥ల వరునికి మంచి రంగు, 5'6" - 5'8" ఎత్తు, 24-28 మధ్య వయస్సు B.Tech చదివి మంచి విశ్వాసియైన వధువు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-F-580**
5. బెంగుళూరులోని ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తు సం॥ 9.6 లక్షలు జీతం, 5'10" ఎత్తు, 30 సం॥ వయస్సు, గలిగిన వరునికి 24-28 మధ్య వయస్సు 5'1" - 5'2" ఎత్తు మంచి చదువు కలిగిన వధువు కావలెను. వివరాలకు సంప్రదించవలసిన రెఫరెన్స్ నంబరు – **SVV-F-581**

**విశ్వాసుల కుటుంబాలలోని యువతీయువకులకు స్పందన వివాహవేదిక ఎంతగానో సహకరిస్తుంది. విశ్వాసులయిన తల్లిదండ్రులు, వధువు, వరుడు వివాహవేదికలో సభ్యులుగా చేరండి. మీకు అప్లికేషన్ పంపిస్తాము. దానిలో వివరాలన్నీ మాకు పంపటం వలన సరైన సంబంధం మీకు తెలియజేయటమే గాక ఈ యువతీయువకులందరికోసం ప్రత్యేక ప్రార్ధనలు చేస్తాము. వివరాలకు ఈ రోజే సంప్రదించండి.**

**స్పందన వివాహవేదిక, పోస్టు బాక్స్ 415, విజయవాడ - 520 002.**

మీ ప్రార్థనా జీవితములో సంతృప్తి చెందియున్నారా ?
మీరు కలిగివున్న ప్రస్తుత అభిషేకముతో సంతృప్తి చెందియున్నారా ?
(అపోస్తలునిగా, ప్రవక్తగా, సువార్తికునిగా, బోధకునిగా, సంఘకాపరిగా)
మీరు చేస్తున్న పరిచర్యలో అభివృద్ధి
పొందగోరుచున్నారా ? స్వస్థతావరం, ప్రవచనవరం, దురాత్మలపై
అధికారం కలిగియుండుట వగైరా... వగైరా...

ఇక్కడ మీకు ఒకనెల దేవుని అభిషేకము గల దైవజనులతో
ట్రైనింగ్ ఇవ్వబడును. ఇది మీ పరిచర్య,
వ్యక్తిగత జీవితంలో అభివృద్ధి చెందుటకు సువర్ణ అవకాశం

JOIN WITH US :

# SCHOOL OF FIVE FOLD MINISTRIES INTERNATIONAL

**Date : 1st to 31st October, 2008**
**Venue : Mancherial, Adilabad Dist., A.P.,**

- Deliverance
- Counselling
- Exciting Worship
- Finding The Gifts
- Fan into flame the gifts
- Special Training for reading the bible and meditation
- Great Food
- Sports and Games
- Training in Musical Instruments & singing

Registration Fee Rs. 500/-
School Fee : Rs. 3,000/-

దీనిలో ఎవరు పాల్గొనవచ్చు ?
పరిచర్య చేస్తున్నవారు, పరిచర్యచేయాలని ఆసక్తి ఉన్నవారికి ఆహ్వానం !

For more information :
Contact : e-mail : info4worldrevivalministries@yahoo.com/gmail.com
Mobile : 09866338124 / 09866792663 / 09895535563

**2009 జనవరి నుండి మేము మూడునెలల మరియు ఆరు నెలల కోర్సులు ప్రారంభిస్తున్నాము.**

## ఈ మాసపు పాట

చరిత్రపుటలలో
మత కలహాల నెత్తురులో
అక్షరాలు చెరిగిపోయిన
ఆధ్యాత్మిక వికలాంగుల తరమిది

**దేవా మా జాతిని రక్షించు**
**యేసూ మా దేశాన్ని కటాక్షించు**

యేసు రక్ష జగద్రక్ష
యేసు కృప దయాభిక్ష
యేసు రాత భగవద్గీత
యేసే నా భాగ్యవిధాత

**దేవా మా జాతిని రక్షించు**
**యేసూ మా దేశాన్ని కటాక్షించు**

నా దేశం, నా జాతి
రక్షించబడని పక్షంలో
నేనెందుకు బతకాలి అని
మనస్సాక్షి ఘోషిస్తున్నది

**దేవా మా జాతిని రక్షించు**
**యేసూ మా దేశాన్ని కటాక్షించు**

## ఈ మాసపు మూర్తిగారి మాట

తిండిబోతులారా గండమున్నది మీకు
కొంచెమాకలిని మిగుల్చుకొనుడు
యేసు కొరకు క్షుత్పిపాసలు పెంచుడు.
మూర్తిగారి మాట ముక్తి బాట.

వృద్ధులైన భక్త వీరుల కోసమై
యువకులారా శ్రద్ధ ఉంచుడెపుడు
తరము అంతరాల తగవులు మనకేల
మూర్తిగారి మాట ముక్తి బాట

మంచి కొంచెమైన మనిషిలో ఉండును
చూచి మెచ్చుకొనుము, శుభము అగును
యేసు మంచి వైపు ఇతరుల నడుపుము
మూర్తిగారి మాట ముక్తి బాట.

యాత్ర చేయువాడు ఆహార పానాలు
మితము క్రమము కలిగి మెలగవలయు
పరమపురికి యాత్ర భద్రము సోదరా
మూర్తిగారి మాట ముక్తి బాట

## విజయవాడ లెప్రసీ కాలనీలోని కుష్ఠురోగుల మధ్య స్పందన పరిచర్యలు
















డా॥ [illegible]









## జులై నెల గ.ను.క ఆల్‌కరెక్టుగా జవాబులు వ్రాసిన వారిపేర్లు

టి.శాంతరత్నం – ఏలూరు,వై. మాణిక్యం – కంచికచర్ల, కె. శెశీల్య – కంచికచర్ల, వై. ఎస్తేరమ్మ – కంచికచర్ల, జె. కోమలాదేవి – విజయవాడ, టి శోభారాని – హన్మకొండ, హెచ్.సరళమ్మ – గిద్దలూరు, బి.సుగుణమ్మ – కావలి, బి.మేరి – హైదరాబాదు, ఎ.ఎస్.ప్రశాంతి – గుంతకల్లు, కె.కనకమ్మ – హన్మకొండ, జి. జయకుమారి – జేగురుపాడు, కె. గ్రేస్ – సికింద్రాబాదు, డి.డి.డి.ఎ.మణి – వైజాగ్, ఆర్. యం.విజయకుమారి – మదనపల్లె, బి.కెంపురత్నకుమారి – హన్మకొండ, జాయ్ అలెగ్జాండర్ – విస్సనపేట, కె.సుదారాణి – అమ్మపాలెం, ఎస్.ఎఫ్.కస్తూరిబాయి – మదనపల్లి, పి.ఎస్.భాగ్యవతమ్మ – గిద్దలూరు, కె.ప్రేమ – గుంటూరు, వి.రోదె – వరంగల్, బి.మణిజయప్రకాష్ – అమ్మిరెడ్డిగూడెం, మార్తా యేసుదాస్ – జమ్మలమడుగు, ఎమ్. ఝాన్సిశాంతకమార్ – హన్మకొండ, పి.దేవదానము – నంద్యాల, బి.కృపానందము – నర్సాపురం, టి.దీనమ్మ – హన్మకొండ, హెచ్.ఫ్లొరెన్సమ్మ – చెన్నదొర్నాల, జి.రెబ్కమ్మ – కలశపాడు, జి.పాల్ – కలశపాడు, జేన్ ఆనంద్ – కర్నూలు, యన్.సత్యనారయణ – వైజాగ్, బి.రాజీర – నెల్లూరు, పి.నయోమి – బెంగుళూరు, జి.సారారావు – బద్వేల్, సుగుణ మార్కు – వరంగల్, ఎస్.దేవమణి – ఎమ్మిగనూరు, జి.నిర్మలా దేవదానం – హైదరాబాదు, జి.కె.యల్.సుగణమ్మ – బద్వేల్, జి.యస్.సునీతరావు – బద్వేల్, బి.మాధవి అశోక్ – పర్కాల, సి.హెచ్.యం.సంపతి జాన్ – పర్కాల, యు.యస్.పురుషోత్తము – ప్రొద్దుటూరు, కె.భారతిదేవప్రియం – కడప, జె.ప్రశాంతకుమారి – గుంటురు, జె.శ్యామల – గుంటురు, మనిత ప్రబాకర్ – నంద్యాల.

**ఒక తప్పుతో వ్రాసినవారు :** డి. షాలేము కుమారి – హైదరాబాదు, యస్. జమీమా – ఒంగోలు, ఆర్. జయమ్మ – గుంతకల్లు, ఆర్.రాజ్యలక్ష్మి – కంకిపాడు, యన్.మార్తమ్మ – గుంతకల్లు, ఫెయిత్‌రాజామణి – మైలవరం, కె.విజయ – తెనాలి, వి.బి.లక్ష్మి – వైజాగ్, సునంద యేసుపాదం – మదనపల్లి, ఎ.శవమ్మ – పొదిలి, ఎస్.జోనాతాన్ – ఒంగోలు, ఆర్.జి.సుశీలాఆంద్రూస్ – ఆరోగ్యవరం, జి.శాంతివర్ధన్‌రావు – దివికోడూరు.

మహిళా స్పందన

# సంఘము, స్త్రీలు, మాట్లాడుట



స్త్రీ పురుషులకు మధ్య ఏ భేదము లేదని, ఇద్దరికి సమాన హక్కులను, అధికారాన్ని దేవుడే అనుగ్రహించాడని, గనుక స్త్రీలు కూడ సంఘములోను, ఏ ప్రాంతమందైనా మాట్లాడ వచ్చని జీవగ్రంథమందు వ్రాయబడిన వాక్యాల్ని బట్టి రుజువగుచున్నది. ఈ అంశములలో మూడు ముఖ్యమైన ఆమాటలు ఇమిడి ఉన్నాయి.

**1. సంఘము, 2. స్త్రీలు, 3. మాట్లాడుట.**

**మొదటిగా వీటి అర్థము తెలుసు కోవాలి.**

**1. సంఘము :** నాలుగు గోడల మధ్య దేవుని ఆరాధిస్తున్నాము. గనుక అదే సంఘమనుకొంటే పొరపాటు పడ్డట్టే. కొందరు తాటాకు పాకల్లో, మరికొందరు క్రింద యిల్లు పైన సంఘము, ఇంకాకొందరు ఆలయము లోపల గ్యాలరీలు కట్టి దేవుని ఆరాధిస్తుంటారు. కాని "ఇద్దరు ముగ్గురు నానామమున ఎక్కడ కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యలో ఉందునని" (మత్తయి 18:20) యేసే శిష్యులకు చెప్పెను. యేసు మన మధ్య ఉండుటకు పెద్దపెద్ద సంఘాలే ఉండనక్కర్లేదు. ప్రపంచ వ్యాప్తముగా, ఒకే సమయములో, సదా కాలము మనతో ఉండగల శక్తిమంతుడు యేసే.

పాతనిబంధన కాలములో దేవుని ఆలయమును రాజైన సొలొమోను ఏడు సంవత్సరములు కట్టించి (1 రాజులు 6:38) దాని ప్రతిష్ఠిత దినమున ఇశ్రాయేలీయు లందరు చూచుచుండగా "నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసము చేయడు. ఆకాశమహాకాశములు సహితము నిన్ను పట్టజాలవు. నేను కట్టించిన ఈ మందిరము ఏలాగుపట్టునని" (2 రాజులు 8:27) ఒప్పుకొన్నట్లు చూస్తున్నాము.

ఆకాశము నా సింహాసనము, భూమి నా పాదపీఠము, మీరు నా నిమిత్తము

కట్టనుద్దేశించు ఇల్లు ఏపాటిది ? నాకు విశ్రమ స్థానముగా మీరు కట్టనుద్దేశించునది ఏ పాటిది? అవన్నియు నా హస్తకృత్యములు కావా? అని దేవుడు సెలవిచ్చిన మాటలను ప్రవక్తయైన యెషయా(66:1,2). తెలియ చేయుగా వాటిని అపొస్తలుడైన పౌలు (అపో.కా 7:50) ఇశ్రాయేలీయులకు తెలియపరచెను.

క్రొత్తనిబంధనలో ''మీరు దేవుని ఆలయమైయున్నారనియు దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? దేవుని ఆలయము పరిశుద్ధమైనది. మీరు ఆ ఆలయమైయున్నారని" క్రీస్తు రాయబారియైన పౌలు (1 కొరింథి (3:16,17) సంఘానికి తెలియజేస్తున్నాడు. ఎందుకంటె "జగత్తును అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తానే ఆకాశమునకును భూమికిని ప్రభువైనందున హస్తకృత ఆలయములలో నివసింపడు'' (అపో.కా 17:24) గనుక ప్రతి ఒక్కవిశ్వాసి (స్త్రీ + పురుషులు) భూమిపై నున్న దేవుని ఆలయమే. ఇవి అంత్యదినాల్లో ఉన్న మనము అన్వయించు కొని ఆత్మ సంబంధమైన ఆలయములో నివసించుటకు ఆయన ఇష్టపడుచున్నాడని గ్రహించాలి. ఆ ఆలయము నీవు నేనే.

**2. స్త్రీలు :** క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్న లాగున పురుషుడు (భర్త) స్త్రీకి (భార్యకు) శిరస్సైయున్నాడు. క్రీస్తే సంఘమునకు రక్షకుడును, సంరక్షకుడై యున్నాడు. (ఎఫెసి 5:23) ఇక్కడ పురుషుడు క్రీస్తునకును స్త్రీ సంఘమునకు సాదృశ్యముగా చూపబడెను. స్త్రీ పురుషులు కలిసి ఉండేదే సంఘము లేక వధువు సంఘమని మనము తెల్సికోవాలి. స్త్రీ అనే మాట గ్రీకు పదమైన "గునె" (Gune) నుండి వచ్చినది. దాని అర్థము భార్య గనుక ఈ బోధలు భార్యల నుద్దేశించి చెప్పబడెనని అనుకొనవచ్చు.

**3. మాట్లాడుట :** స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను. వారు లోబడి యుండవల్సిందేగాని మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రము చెప్పుచున్నది. వారు ఏమైన నేర్చుకొనగోరిన యెడల ఇంట తమ తమ భర్తలనడుగవలెను. సంఘములో స్త్రీ మాట్లాడుట అవమానకరము. (1 కొరింథి 14:34-35).

ఇక్కడ మాట్లాడ కూడదని వ్రాయబడిందే గాని బోధించకూడదని వ్రాయబడలేదని గుర్తించాలి. ప్రతి స్త్రీకి తమ భర్తలతో ఎక్కడైనను, ఎప్పుడైనను, ఎంతసేపైనను మాట్లాడుకొనే హక్కు వారికున్నది. గాని సంఘములో అభిషేకించబడిన దేవుని సేవకులు వాక్యమును బోధించు నప్పుడు మాట్లాడకూడదని అర్థము. ఆనాటి సమాజ కట్టుబాట్లను, అనాగరికతను, అజ్ఞానాన్ని, అసభ్య ప్రవర్తనను బట్టి అలా ఆజ్ఞాపించెను.

ఈ రెండు వచనాల్ని మనము జాగ్రత్తగా ధ్యానించినట్లయితే స్త్రీలు అనగా వధువు

సంఘము (విశ్వాసులందరు) మౌనముగా ఉండాలి. ఆ సమయములో దేవుని సన్నిధిలో నిలువబడి వాక్యమందించే సేవకుని మాటకు విధేయులై వాక్యము వినాలే గాని మాట్లాడ కూడదని అర్థమగుచున్నది. మరి ఏమైన నేర్చుకోగోరినయెడల భర్తలను అడుగవలెనని వ్రాయబడెను కదా. మరి అవివాహితులు, భర్తలు అవిశ్వాసులైతే లేక భర్తను కోల్పోయిన వారు ఎవరిని అడిగి తెల్సుకోవాలనే ప్రశ్నలు రాకమానవు.

"నిన్ను సృష్టించిన వాడు నీకు భర్తయై యున్నాడు. సైన్యముల కధిపతియగు యెహోవా అని ఆయనకు పేరు." (యెషయా 54:5) గనుక సంఘమంతయు లేక విశ్వాసులందరు (స్త్రీ+ పురుషులు) ఆ ప్రభువు పాదాల చెంత మరియవలె, ప్రార్థనాపూర్వకముగా కూర్చుని, కనిపెట్టి, నేర్చుకోవాలని దాని అర్థము. ఎందుకంటె యేసే ఉత్తమ బోధకుడు ఆయనే మనందరికి మార్గదర్శి.

"యెహోవా ఎదుట మౌనముగా ఉండి ఆయన కొరకు కనిపెట్టుకొని యుండుమని" (కీర్తన 37:7) "సీయోనులో మౌనముగా ఉండుట నీకు స్తుతి చెల్లించుటే" (కీర్తన 65:1) అని రాజైన దావీదు, యెహోవా తన పరిశుద్ధా లయములో ఉన్నాడు ఆయన సన్నిధిని లోకమంతయు మౌనముగా ఉండును గాకని ప్రవక్తయైన హబక్కూకు (2:20) క్రీ.పూర్వమే తెలియపరచెను.

అంటే విగ్రహాలు మాట్లాడలేవు. సర్వశక్తి మంతుడైన దేవుడు మాట్లాడ గలడు. పరలోక మందలి సింహాసనాసీనుడైయున్న దేవుడు భూమిపై నున్న దుర్మార్గులను గూర్చి తన తీర్పులు వినిపిస్తున్నప్పుడు మనుష్యులు మౌనముగా ఉండి, ఆయన మాటలను వింటూ ఆయన నుండి మనము నేర్చుకోవాలి. వ్రాయబడిన ఈ వాక్యాలు ఆధారముగా సంఘమంతయు అనగా స్త్రీ పురుషులు మాట్లాడకుండ మౌనముగా ఉండాలని తెల్సికొన్నాము. ఈ ప్రవచన వాక్యాల్నిబట్టి ఒక్కొక్కరికి అనుగ్రహించబడిన ఆత్మవరాల్ని బట్టి పరిశుద్ధాత్ముడే కార్యసిద్ధి కలుగజేస్తాడు. అంతేకాని మాట్లాడవద్దని ఆపుట ఎవరి తరము కాదని గ్రహించాలి !

తరువాత ధర్మశాస్త్రము ఈలాగు చెప్పుచున్నది (1కొరింధి 14:34) అనే మాటను మనము చదివినప్పుడు ప్రియులారా, మనము ధర్మశాస్త్ర యుగములో లేమని జ్ఞాపకము చేసికోవాలి. ఎందుకంటె యేసు ఈ లోకానికి వచ్చి "అపరాధముల వలనను శరీరమందు సున్నతి పొందకయుండుట వలనను మీరు మృతులైయుండగా దేవుడు వ్రాతపూర్వకమైన ఆజ్ఞలవలన మన మీద ఋణముగాను విరోధము గాను ఉండిన పత్రమును మేకులతో సిలువకు కొట్టి, దాని మీద చేవ్రాతను తుడిచివేసి మనకు అడ్డము లేకుండా దానిని ఎత్తివేసి మన అపరాధములన్నిటిని క్షమించెను. (కొలస్సి

2:13-15) అంటే ఆయన కల్వరి సిలువలో చిందించిన రక్తముతో మన పాపాల్ని, శాపాల్ని, తుడిచి విముక్తుల్నిచేసి నూతన నిబంధన జనులుగా ఈ కృపా యుగములో మనము జీవిస్తున్నామనే విషయాన్ని మనం జ్ఞాపకముంచు కోవాలి.

మరొక ముఖ్యమైన విషయము ఇక్కడ తెల్సికోవల్సినదేమనగా, మాట్లాడుట, బోధించుట అనే ఈ రెండు మాటలకు అర్థాలు వేరని, ఇక్కడ మాట్లాడ కూడదనే వ్రాయబడింది గాని బోధించకూడదని వ్రాయబడలేదని గమనించాలి.

**మాట్లాడుట :** ఇంగ్లీషులో SPEAK అను పదాన్ని SPRECHEN అను గ్రీకు పదమునుండి తర్జుమా చేయబడెను. ఈ SPEAK లేక మాట్లాడుట అనే పదానికి అర్థమేమంటే "To Utter words with the Ordinary Voice" అనగా సాధారణ స్వరముతో క్షేమ సమాచారము లాంటి మాటలు మాట్లాడుట. 1 కొరింధి 14:5,6,9,19,26-31,34 వచనాలు ఈలాంటివేనని తెలియుచున్నది.

**బోధించుట :** ఇంగ్లీషులో PREACH అను పదాన్ని PRAEDICARE అను Latin పదమునుండి తర్జుమా చేయబడెను. అనగా To declare in Public. PRAE = before, DICA = I Proclaim అని అర్థము. అంటే I Proclaim before the public అనగా ప్రజలందరి మధ్య అధికారముతో చెప్పుట అని అర్థం. New websters Dictionary ఆధారముతో వ్రాయబడెను.

ఇక్కడ పౌలుగారు Speak అను పదమును మాత్రమే వాడినట్లు వ్రాయబడింది గాని Preach అను పదమును వాడలేదని తెల్సికోవాలి. గనుక స్త్రీలు కూడ సంఘములో బోధించవచ్చని మరొకసారి తెలియచేయు చున్నాను.

మాటలను "లాలియొ" అని కూడ అంటారు. లాలియొ అనగా అమర్యాదగా మాట్లాడుట అంటే అర్థము లేని మాటలు, ఇతరుల గురించి చాడీలు చెప్పడము. గొప్పలు చెప్పుకోవడము లాంటివి. నిషేధించి విధేయతతో, భయభక్తులు కలిగి ఉండాలని లేని ఎడల అట్టివారు బయట ఉండవలసి వస్తుందని ఆయన ఉద్దేశము. అంతేకాని స్త్రీలు మాట్లాడ కూడదని అతని ఉద్దేశము కాదు.

స్త్రీనుండి పురుషుడు, పురుషునినుండి స్త్రీ సమస్తము దేవుని మూలముగా కలిగినట్లు అయితే ప్రభువునందు స్త్రీకి వేరుగా పురుషుడు లేడు, పురుషునికి వేరుగా స్త్రీలేదని ఇద్దరికి సమాన హక్కులు, అధికారాలు ఆ దేవాది దేవుడే ఇచ్చినట్లు తెల్సికొన్నాము. దేవునికి స్తోత్రం ఆమేన్.




స్వేచ్ఛగా ఉండాలని ప్రతిమానవాత్మ కోరుకుంటుంది. అయితే దాని కోసం ప్రయత్నించే అనేకులు, వాస్తవానికి బంధకాల్లో చిక్కుకుంటున్నారు.

గమనించండి, స్వేచ్ఛలేక స్వాతంత్ర్యం అనేది దేవుడు నిర్దేశించిన మార్గంలో పయనించినపుడు మాత్రమే లబిస్తుంది. ఉదాహరణకు ఓ పక్షిని గమనించండి. పక్షి ఆకాశంలో విహరించటం దాని ప్రకృతి. దేవుడు నిర్దేశించిన మార్గం, స్వేచ్ఛ. అయితే పక్షిని తీసుకెళ్ళి నీళ్ళల్లో పెట్టామనుకోండి. ఊపిరాడక చచ్చిపోతుంది.

అదే విధంగా ఓ చేపను గమనిద్దాం. నీటిలో ఉన్నప్పుడు చేప పూర్తి స్వేచ్ఛను కలిగియుంటుంది. నేల మీద కొంత సేపు ఉంచగానే విలవిలలాడుతుంది. కారణం నీటిలో ఉండటం దేవుడు చేపకు నిర్దేశించిన విధానం. దానికి స్వాతంత్ర్యం.

అదే విధంగా దేవుని బిడ్డలు దేవుడు నిర్దేశించిన మార్గంలో పయనించటమే ఉత్తమం. దేవుని ఆజ్ఞలకు విధేయులవటం సర్వశ్రేష్టం. చేప కోసం నీరు, పక్షి కోసం గాలి ఎంత వాస్తవమో దేవుని పిల్లల జీవితాల్లో అది అంతే వాస్తవం.

యేసు ప్రభువన్నారు. "మీరు నా వాక్యములో నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులై సత్యాన్ని గ్రహిస్తారు. అప్పుడు సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది."

**ఆదాము హవ్వలు :**

బైబిలు గ్రంథంలో మొదటి దంపతులు స్వేచ్ఛగా ఉండాలని ప్రయత్నించారు. వారు కోరుకున్నది లభించింది. కాని అది దేవుడు నిర్దేశించిన మార్గం కాదు. అందుకే మరణం ప్రాప్తించింది. గమనించాలి. స్వతంత్రమనేది మన యిష్ట ప్రకారం చేసుకోవచ్చు అని అనుకుంటాం. కాని దేవుడంటున్నాడు నిజమైన స్వతంత్రం విధేయత, ఏది చేయకూడదో తెలుసుకోవటం ద్వారా లభిస్తుంది. దేవుడు నిర్దేశించిన నియమాలు, కట్టడలు, ఆజ్ఞలు పాపంలో పడకుండ కాపాడతాయి.

ఈజిప్టు నది నైలు. యోసేపు ఈజిప్టులో వున్నత పదవిలో వున్నప్పుడు ఈజిప్టు నది రహస్యం బాగా తెలుసు కున్నాడు. ఈజిప్టులో

నైలునది నాగరికత పర్యాప్తమై వుంది. ఈజిప్టు దేశం ఆర్థికస్థితి నైలునది మీదే ఆధారపడి వుంది.

రోడ్డు మీద నడవటానికి మనకు స్వేచ్ఛ, స్వతంత్ర్యం, ఉన్నాయి. అంతేగాని వేగంగా వచ్చే వాహనానికి అడ్డుపోయి, కష్టాల పాలవటం బుద్ధిహీనత అవుతుంది కదా !

ఆదాము హవ్వలు దేవుడి ఆజ్ఞను అతిక్రమించి పాపం చేసి మరణాన్ని కొనితెచ్చుకున్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకూ మానవుడు మరలా స్వేచ్ఛను స్వతంత్రాన్ని కలిగి వుండాలని దేవుడు కోరుకుంటున్నాడు. తన ప్రజలను అందుకోసం ఆహ్వానిస్తుంది.

## ఇశ్రాయేలీయులు :

స్వేచ్ఛను పొందిన ఓ బానిస ఎంత సంతోషిస్తాడో ఆలోచించండి ! భయం కరమైన దానత్వం నుండి ఇశ్రాయేలు ప్రజను విడిపించి, వారికి స్వేచ్ఛను, స్వతంత్రాన్ని ప్రసాదించాడు దేవుడు. కాని ఇశ్రాయేలీయుల నరనరాల్లో బానిస మనస్తత్వం జీర్ణించుకుపోయింది. అందుకే తిరిగి ఐగుప్తుకెళ్ళాలని ఆశించారు.

మనం కూడా యేసు ప్రభువును సొంత రక్షకుడిగా అంగీకరించినపుడు స్వతంత్రులమవుతాము. కారణం పాప బానిసత్వానికి చెల్లించాల్సిన వెల యేసయ్య సిలువలో చెల్లించాడు. మన గత పతనాలకు, పాపాలకు ఏ మాత్రం సిగ్గుపడనవసరం లేదు. కారణం దేవుడు మనల్ను క్షమించాడు. గత పాపాల విషయమై మరచిపోయాడు. అయితే ఓ హెచ్చరిక ఇశ్రాయేలీయుల వలె మనం కూడా గత పాత పాపు బ్రతుకుకు తిరిగి వెళ్ళ మనల్ను ప్రయత్నించే శోధనల విషయం కడు జాగ్రత్త వహించాలి.

## సువార్త ప్రసాదించే స్వతంత్రము :

పౌలు భక్తుడు గలతీ 5 అధ్యాయంలో స్వాతంత్ర్యాన్ని గురించి సెలవిచ్చిన మాటలు ఈ సందర్భంలో మనకెంతో ప్రయోజనకరం.

క్రీస్తు మనకు అనుగ్రహించి స్వాతంత్ర్యం మన యిష్ట ప్రకారం జీవించటానికి కాదు. మనిష్టప్రకారం జీవించే స్వేచ్ఛలో మరలా మనం పాపం చేయటానికి అవకాశముంది. ఏ దేవునికి స్తోత్రం. ఇప్పుడు మనకున్న స్వతంత్రం గతంలో మనం ఏం (మంచి) చేయులేకపోయావో అధిక చేయగలుగుతున్నాము. నిస్వార్థంగా జీవించగలుగు తున్నాము.

పాపానికి స్వతంత్రం, ప్రభువు సేవచేయుటకు గల స్వతంత్రం ఈ రెండింటికి మధ్య గల తేడా భక్త పౌలు తెలియజేయున్నాడు.

పాపం చేయటానికి ఉన్న స్వతంత్రాన్ని అస్సలు స్వతంత్రమే అనము, కారణం అది నిన్ను సైతానుకు, ఇతరులకు నీ స్వంత చెడ్డ కోరికలకు దాసుణ్నిగా చేస్తుంది. పాపానికి దాసులైనవారు నీతి జీవించటానికి స్వతంత్రులు కాదు. అందుకు విరుద్ధంగా దేవుని పిల్లలు పాపానికి దాసులుకారు, మంచిని జరిగిస్తూ వారి క్రియల ద్వారా దేవుణ్ని మహిమపరచటానికి స్వతంత్రంలవు తున్నారు. దేవునికి స్తోత్రం.

రేడియో పాఠం

# నిర్గమ కాండము

ఆచార్య ఆర్కే

ప్రియసోదరీ సోదరులారా! దేవుని వాక్యంనికి మీరంతా సిద్ధంగా ఉన్నారు గదా ! ఈరోజు మిమ్ములను ఒక మాట అడుగుతాను. అసలు దేవుని వాక్యం ఎందుకు వినాలి ? సమాచారాన్ని సేకరించుకోడానికా ? అనేక విషయాలను తెలుసుకొని పండితులమవడానికా ? అనేక వివరాలు పోగు చేసుకోవచ్చు అనేక సత్యాలను తెలుసుకోవచ్చు. కానీ అసలు ప్రయోజనం అది కాదు. ఎందరో వేదాంతు లున్నారు. వీరికి ఎన్నో సంగతులు తెలుసు. చరిత్రలో ఈలాంటి వారిని చాలామందిని చూచాము. బైబిలులో ఉన్న సంగతులన్ని కూలంకుషంగా తెలిసిన వారున్నారు. వీరిలో చాలామంది బైబిలు సత్యాలను తమ స్వంత జీవితాలకు అన్వయించుకోలేక అపజయం పాలయ్యారు.

అందుచేత వారి జీవితాలలో మార్పు కాన రాదు. కేవలం బైబిలు జ్ఞానం వలన జీవితంలో మార్పురాదు. జ్ఞానమేకాదు మన లక్ష్యం. అది ఆరంభం మాత్రమే. వ్యక్తిగత జీవితాలకు ఈ జ్ఞానాన్ని అన్వయించుకోవాలి. అప్పుడది అనుభవ జ్ఞానమవుతుంది. వ్యక్తిగత సమస్యలు వత్తిడులు మనల్ను ఆవరించి ఉన్నాయి. బైబిలు సత్యాలు మనకు సమస్యల నుండి విడుదలను స్వేచ్ఛను కలిగించేటట్లు వాటిని అన్వయించు కోవాలి. బైబిలులోని సత్యాలు అన్ని కాలాలకు చెందినవి. నీవు విన్న సత్యాన్ని గ్రహించి, ఆ ప్రకారం చేయాలి. అప్పుడది నీజీవితంలో భాగమైపోతుంది. మార్కు 4:24, హెబ్రీ 5:14 మీరు వినలేదా ? యేసు ప్రభువు అన్నాడు. మీరు ఏమి వింటున్నారో జాగ్రత్తగా చూచుకోండి. నిన్ను మహిమ పరుస్తాము. వాక్యాశీర్వాదములు మాపై వర్షించుమని యేసు నామమున ప్రార్థిస్తున్నాం తండ్రీ ఆమేన్ !

సోదరీ సోదరులారా! మీ బైబిలు తెరవండి. వాక్య భాగాన్ని గమనిస్తూ ఉండండి. జాగ్రత్తగా వినండి. ఈరోజు పాఠం నిర్గమకాండం 10: 1-29 వరకు ఈజిప్టు దేశమంతటి పైకి మిడతలు వచ్చిపడుతున్నాయి. యెహోవా మోషేతో అన్నాడు. నీవు ఫరో వద్దకు వెళ్ళు. నేనే యెహోవానని వీరు తెలుసుకొనేటట్లు నేను చేసే సూచక క్రియలను ఈజిప్టు దేశీయుల ఎదుట కనపరచటానికి నేను వారి యెడల జరిగించిన వాటిని వారి ఎదుట కలుగచేసిన సూచక క్రియలను నీవు నీ కుమారునికి నీ కుమారుని కుమారునికి ప్రచురం చేసేటట్లు నేను అతని హృదయాన్ని అతని సేవకుల హృదయాలను కఠిన పరిచాను. మోషే నీవు వెళ్ళి ఫరో ఎదుట అధికార పూర్వకంగా మాటలాడు. అతని కఠిన

హృదయాన్ని నేను కఠిన తరం చేశాను. నాశక్తిని ప్రదర్శించటానికి నేను ఇంకా ఎక్కువ అద్భుతాలు చేయబోతున్నాను. నీ కొడుకులకు, మనుమలకు, నీ కూతురులకు, నీ మనవరాండ్లకు ఈ సంగతులు కథల రూపంలో చెప్పు నేను ఈజిప్టులో చేసిన అద్భుతాలను గురించిన వాస్తవ గాథలను మీ పిల్లలకు చెప్పు. పాటల రూపంలో నేర్పు. పాఠాలు భోదించు. చూడు మోషే ఈజిప్టు వారిని నేను ఏమి చేశానో గమనించావా ? వారి మూర్ఖత్వం బట్టబయలు చేశాను. నేనే యెహోవానని ప్రత్యక్షపరచుకొన్నాను.

మోషే అహరోనులు ఫరో వద్దకు వెళ్ళి అతన్ని చూచి ఇలా చెప్పారు. హెబ్రీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చిన దేమనగా ! నీవు ఎన్నాళ్ళవరకు నాకు లొంగనొల్లక ఉంటావు. నన్ను సేవించటానికి నాజనులను పోనియ్యి. నీవు నాజనులను పోనియ్యనొల్లని యెడల ఇదిగో రేపు నేను మిడతలను నీప్రాంతములలోనికి రప్పిస్తాను. ఇక్కడ మోషే అహరోనులు మరోసారి ఫరోను సందర్శిస్తున్నారు. యెహోవా మాటగా ఫరోకు చెప్పుతున్నారు. మాదేవుడు *(హీబ్రూ)* వారి దేవుడు. అనగా ఇశ్రాయేలీయులకు దేవుడు. ఫరో రాజా, నీవు ఆయనకు లోబడకుండ ఎంత కాలం ఇలా బుకాయిస్తావు. ఆయన మాట విని ఆయన ప్రజలను పోనియ్యి. వారు తమ దేవుణ్ని ఆరాధించుకుంటారు. ఫరో రాజా విను. నీవు గనుక దేవుని ప్రజలను వెళ్ళనియ్యకపోతే నీదేశంలోకి మిడతలు వచ్చిపడతాయి.

ఎవడూ నేలను చూడలేనంతగా మిడతలు భూమిని కప్పివేస్తాయి. వడగండ్ల దెబ్బను తప్పించుకొని మిగిలిన దానిని మిడతలు తిని వేస్తాయి. ఈ మిడతలు పొలములో మొలచిన ప్రతి చెట్టును తినివేస్తాయి. మిడతలు మీ ఇండ్లలో, నీ సేవకులందరి ఇండ్లలో, ఈజిప్టు దేశీయులందరి ఇండ్లలో, నిండిపోతాయి. రాజభవనం నిండా మిడతలే. అధికారుల ఇండ్లనిండా మిడతలే. అంతా మిడతల మయం. భూమి కనబడదు. సందులేకుండ మిడతలు భూమిని కప్పివేశాయి. నీ పితరులు గానీ నీ పితామహులు గానీ ఈ దేశంలో కాపురమున్న నాటి నుండి నేటి వరకు అట్టి వాటిని చూడలేదు. ఈ మాటలు చెప్పి మోషే ఫరో సమక్షంలో నుండి వెళ్ళిపోయాడు. అప్పుడు ఫరో సేవకులు అతనితో అన్నారు. ఇది మా పవిత్ర యాత్ర. అందులో అందరు పాల్గొనాలి. మాకున్నదంతా మా ఆస్తిపాస్తులు, మా కుటుంబాలు, పిల్లలు, పెద్దలము అందరము వెళ్ళాలి. అని మోషే అహరోనులు ఫరోకు తెలియచేశారు. అందుకు ఫరో అన్నాడు. చిన్న పిల్లలను తీసుకువెళ్ళ నియ్యను. దేవుని తోడు అని చెప్తున్నాను. మీ దురాలోచన నాకు తెలిసిపోయింది. మీలో పురుషులు మాత్రమే వెళ్ళండి. యెహోవా సేవ జరిగించుకోండి. అదే గదా మీరు అడిగేది. ఫరో వారిని తన ఎదుట నుండి వెళ్ళగొట్టాడు. సోదరీ సోదరులారా వింటున్నారా ! దేవుడు మోషేతో చెప్పిన మాటలు ఎంతో విలువైనవి. మోషేతో కలిసి దేవుడు జరిగించిన అద్భుతాలు తరతరాలకు కథలై కావ్యాలై, పాటలై, పద్యాలై, వారిని ఉద్రేక పరిచాయి. ఫరోను ఎదిరించి నిలచిన మోషే అహరోనుల అనుభవాలు తరువాత తరాలకు, వారసత్వంగా సంక్రమించాయి. సోదరీ సోదరులారా ! మీ

ఆధ్యాత్మిక అనుభవాలు మీ పిల్లలకు మీరిచ్చే వారసత్వమని మీరెన్నటికి మరచిపోకండి. దేవుడు ఒక వ్యక్తి జీవితంలో ప్రవేశించినప్పుడు ఆ వ్యక్తి జీవితం క్రొత్త మలుపు తిరుగుతుంది. సోదరుడా ! సోదరీ ! దేవుడు నీపట్ల జరిగించిన మేళ్ళు తరతరాలకు పిల్లలు చెప్పుకునే వాస్తవ గాధలౌతాయి. ఇవి వారి విశ్వాసానికి పునాదులౌతాయి. ఫరో ఇశ్రా యేలీయులను మొదటి నుండి వెళ్ళనియ్యను అంటున్నాడు. ఫరోలోని భక్తి హీనత దేవ వ్యతిరేకత బట్ట బయలు చేయుటమే దేవుని ఉద్దేశ్యం. ఫరోతో నిమిత్తం లేకుండానే దేవుడు ఆకస్మాత్తుగా తన ప్రజలను అద్భుతరీతిగా తీసుకపోగలడు. అయితే దేవుడు అలా చేయటానికి ఇష్టపడడు. ఫరోకు భయపడి దేవుడు తన ప్రజలను రహస్యంగా తీసుకు పోయాడని ఫరో ప్రచారం చేస్తాడు. అందుకే దేవుడు అలా చేయలేదు. అంతే కాదు ఫరో పశ్చాత్తాపం చెందటానికి దేవుడు అతనికి అవకాశం ఇవ్వాలి కదా ! అందుకే దేవుడు ఈ పద్ధతి అవలంబించాడు. దేవుడు తన ప్రజలకు తన మహామహిమను ప్రత్యక్షపరచగోరు చున్నాడు. దేవుడు వారిని వాగ్దత్తభూమికి చేర్పించగల సమర్ధుడు. అదే దేవుడు అబ్రహాము, ఇస్సాకు, యాకోబులతో చేసుకొన్న నిబంధన. అది ఎన్నటికి వీగిపోదు. అప్పటి నుండి 4 వేల సంవత్సరాల పర్యంతం పస్కా పండుగ ద్వారా దేవుని ప్రజలు జ్ఞాపకం చేసుకుంటూనే వస్తున్నారు. ఫరో సేవకులు ఫరోకు హితవు చెప్పుతారు. రాజా మీ మొండి వైఖరి వలన దేశం ఎలా నాశనమైపోతుందో చూశారా ! ఎంతకాలం మీరు ఇలాంటి మొండి వైఖరిని అవలంబిస్తారు ? వారిని వెళ్ళిపోనివ్వండి. అంటూ ఫరో సేవకులు ప్రాదేయపడి చెప్పారు. ఫరో మళ్ళీ బేరసారాలు మొదలు పెట్టాడు. మీ పిల్లలను ఇక్కడనే ఉంచి మీరు వెళ్ళండి అంటున్నాడు. పెద్దవారు వెళ్ళితే చాలులే అంటున్నాడు. ఫరోకు అనుమానం కలిగింది. ఇశ్రాయేలీయులు మూడు రోజులు ప్రయాణం చేసి అరణ్యంలోకి వెళ్ళిపోయ్యారంటే వారు ఇంకా ముందుకు సాగిపోతారు. మళ్ళీ వెనక్కు తిరిగిరారు. వీరి పిల్లల్ను ఇక్కడ బిగబడితే పిల్లల కోసం తిరిగి వస్తారు. సోదరీ సోదరులారా చిన్న పిల్లలు లేకుండ మీరు దేవుణ్ని ఎలా ఆరాధించగలరు ? పిల్లలను లోకానికి అప్పగించి మీరు దైవసేవ చేస్తారా ? దేవుణ్ని ఆరాధిస్తారా ? క్రైస్తవ తల్లిదండ్రులారా ? మీ పిల్లలకు గొప్ప చదువులు చెప్పిస్తున్నారు. వారికి గొప్ప గొప్ప ఉద్యోగాలు రావాలని తాపత్రయపడుతున్నారు. పిల్లలు దేవునికి దూరమైపోతున్నారు. ఇది ఎంతో విషాదకరమైన పరిస్థితి. అనేక మంది పిల్లలు తమ తల్లిదండ్రుల నిర్లక్ష్యం వలన లోకానికి అమ్ముడుపోతున్నారు. పిల్లలను ఈ లోకంలో గొప్ప వారిని చేస్తున్నారు గానీ వారిని పరలోకానికి దూరం చేస్తున్నారు. ఈ లోకమందలి శరీరాశ, నేత్రాశ, జీవపుడంబం పిల్లల మనస్సును నింపి వేస్తున్నాయి. క్రైస్తవ కుటుంబంలో పుట్టి కూడ క్రైస్తవానికి అపఖ్యాతి తెచ్చే పనులు చేస్తున్న యువతీ యువకులు ఎందరో మన చుట్టు ఉన్నారు. క్రైస్తవ తల్లి దండ్రులారా వింటున్నారా ! మీ పిల్లలు లోకంలో దారి తప్పిపోతున్నారు. దానికి మీరే కారకులు. ఇది సమరయలో శిశుహత్యలాంటిది.

తరువాత భాగం వచ్చేనెల

పొరుగువారి కోసం...

# సద్గురువు



"నేను దేవుని దగ్గర నుంచి వచ్చాను" అని చెప్పాడు యేసుప్రభువు. ఆ మాట నిజమైతే ఆయన దేవుని గురించి దివ్యమైన ఉపదేశాలు అందించ గలిగేవాడు అనుకోవడం పొరపాటు కాదు. కాబట్టి ఈ ప్రశ్న మళ్ళీ అడిగి చూద్దాం. "శాశ్వతుడైన సర్వాతీతుడైన దేవుడు ఎలా ఉంటాడు ? ఆయనతో పరిచయం మనకు సాధ్యమౌతుందా ? దేవునిలో గుణాలున్నాయా ? ఉంటే ఆ గుణాలు ఏవి ?" ఈ ప్రశ్నలు అడిగాం. సరే, ఇప్పుడు జవాబులు కోసం యేసుక్రీస్తు ఉపదేశాలను జాగ్రత్తగా పరిశీలిద్దాం.

## మర్మం

దేవుని గురించి మనం గ్రహించలేని విషయాలు ఎన్నో ఉన్నాయి. ఇహలోకం గడ్డమీద మనం ఉన్నంతకాలం కొన్ని విషయాలు మనకు అంతుపట్టవు కూడా. దేవుణ్ణి వర్ణించలేము. దేవుడు నిత్యుడు, అనంతుడు, అదృశ్యుడు. మనం ఊహించలేనంత మహిమ, వైభవం, శోభగలవాడు. కంటితో ఆయనను చూడలేము. దేవుని ఎదుట మనమంతా భయభక్తులతో తల ఒగ్గవలసిందే. ఆయనకు శిరసావహించవలసిందే. వినయంతో పడి ఉండవలసిందే. మనకు మించిన గూఢమైన సత్యాల గురించి తొందరపడి మాట్లాడకూడదు. ఇదంతా నిజమే. అయితే దేవుడు తానే తనను గురించిన సత్యాన్ని వెల్లడి చేయగలడని అనుకోవచ్చు. దేవుడు అలా చేస్తే ఆయన ఎలా ఉంటాడో కొంతవరకైనా మనం తెలుసుకో గలుగుతాం.

యేసు ప్రభువు తనను ఈ లోకానికి పంపిన దేవుని గురించి పదే పదే మాట్లాడాడు. ఆయన దేవుని గురించి మనకు వెల్లడి చేసే విషయాలు పవిత్రమైనవి, సుందరమైనవి, ఉన్నతమైనవి. కానీ ఈ చిన్న పుస్తకంలో వాటినన్నిటినీ మనం పరిశీలించలేము. కొన్నిటిని మాత్రం తీసుకొని వాటిని క్లుప్తంగా పరిస్తాం.

## దేవుని స్వభావం

అదొక బావి. దాని ప్రక్కనే ఒక రోజు యేసు కూచునివున్నాడు. అక్కడే ఒక స్త్రీ నిలిచివుంది. ఆమెకు దేవుడంటే సరిగ్గా తెలియదు. దేవుడు లేకుండానే బ్రతుకుదాం అనుకుంటుంది. ఆమెతో యేసు సంభాషించాడు. మాటల సందర్భంలో ఆయన దేవుని గురించి ఇలా అన్నాడు. "నిజమైన ఆరాధకులు ఆత్మతో సత్యంతో తండ్రిని ఆరాధించే

కాలం వస్తూవున్నది. అది రానే వచ్చింది. అలాంటి ఆరాధికులు కావాలని తండ్రి వెదుకుతూవున్నాడు. దేవుడు ఆత్మ గనుక ఆయనను ఆరాధించేవారు ఆత్మతో సత్యంతో ఆరాధించాలి."

ఈ మాటలను మొదట చూద్దాం. దేవుని స్వభావాన్ని గురించి యేసు నేర్పిన సత్యాలు మరి కొన్ని ఉన్నాయి. వాటిని తరువాత ధ్యానం చేస్తాం.

## మొదటిది : దేవుడు ఉన్నాడు.

దేవుడ ఉన్నాడు అనేదాన్ని గురించి ఎప్పుడూ ప్రశ్నించవలసిన అవసరంలేదు. యేసు ప్రభువు మాట నిజమైతే, నాస్తికుల వాదమంతా పచ్చి అబద్ధమై ఊరుకుంటుంది. దేవుడు లేడని వాదించేవారు ఎందరో చాలా కాలం నుంచీ ఉన్నారు. వారిలో ఎవడు చెప్పినదైనా నమ్మకముందు యేసు ప్రభువు ఉపదేశాన్ని చూడాలి. నాస్తికులందరి బోధనూ ఒక చోట చేర్చి, యేసు ఉపదేశాలతో పోల్చి చూడండి. యేసు చెప్పిన మాటలు నమ్మడానికి సరైన కారణాలు అనేకం మనకు కనబడుతున్నాయి. యేసు ప్రభువు దేవుని దగ్గర నుంచి వచ్చాడు. దేవునితో ఎడతెగని సహవాసం చేశాడు. దేవుని మూలంగా గొప్ప కార్యాలు చేశాడు. దేవుని ఉనికిని గురించి ఆయనతో వాదించలేము. దేవుని ఉనికిని ప్రత్యక్షంగా చూపి దృఢపరచాడు. దేవుడున్నాడు అనడానికి మనకు లభించే రుజువుల్లో ఆయనే బలమైన రుజువు. దేవుడు లేడు అనడానికి నాస్తికుడిని బలమైన రుజువు చూపమనండి, చూపలేడు.

నేను కూడా ఒకప్పుడు ఈ నాస్తికుల ప్రభావంలో పడిపోయినవాణ్ణే. అనేకులు ఈ ప్రమాదంలో పడిపోతున్నారని నాకు తెలుసు. లోకంలో అనేకుల జీవిత విధానం కలిగించే విషాదకరమైన ఫలితాలలో నాస్తికత ఒకటి. గానీ దేవునికి ఉనికి లేదని రుజువు చేయడం అసాధ్యం. దేవుడు లేడనవచ్చు, గానీ దాన్ని ఎవరూ నిరూపించలేరు. రుజువు చేయలేని విషయాన్ని పట్టుకొని వ్రేలాడడం తెలివైన పనేనా ? తనకు లేని జ్ఞానం ఉన్నదని నటిస్తున్నాడు నాస్తికుడు. మానవుడు బలహీనుడు. మితులకు లోనైనవాడు. మహా గూఢమైన జగత్తులో చిన్న నలుసులాంటి ఈ భూగోళం మీద బ్రతుకుతున్నాడు. భూమి ఉత్పత్తిని మానవుడు ఊహించవలసిందే. దేవుడు లేకుండానే ఇదంతా కలిగిందని వాదించడం అవివేకం. అది వెర్రి పని. దేవుడు లేనే లేడనడం అర్థం లేని ప్రలాపం.

యేసుప్రభువు దేవుని దగ్గర నుంచి వచ్చిన గురువే. ఆయన నేర్పినదేమిటి ? దేవుడు ఉన్నాడు. మనం దేవుణ్ణి అనుభవించగలం. మనం యథార్థమైనవారమైతే, దీన్ని ఇట్టే గ్రహించగలం. కానీ తెలుసుకోవడం ఇష్టముండాలి గదా ! "అడగండి, మీకు ఇవ్వబడుతుంది. వెదకండి, మీకు దొరుకుతుంది. తలుపు తట్టండి, తెరవబడుతుంది" అని యేసు అన్నాడు.

(ఇంకావుంది)

# ప్రార్థన వేదిక

**1. టి.జ్ఞానమ్మ - సంగారెడ్డి జిల్లా**
ఆంథోనిరెడ్డిగారి కుటుంబము కోసం

**2. యన్. సువర్ణ - ఎమ్మిగనుర్**
సునీత గర్భఫలం కొరకు

**3. డి. కృపాచంద్ - నిడదవోలు**
కుమార్తె వివాహము కోసం

**4. బి. రాజారావు - మాచెర్ల**
అశోక్‌బాబు ఉద్యోగం కొరకు

**5. యం. పద్మాచారి - మైలవరం**
కుమారుని ఉద్యోగం కొరకు

**6. జె. కృపానందము - తెనాలి**
కుమార్తె, కుమారుని వివాహం కోసం

**7. జి.ఎన్. సునీత కుమారి - బద్వేల్**
ఉద్యోగం, తల్లి ఆరోగ్యం కోసం

**8. మరియమ్మ - బెంగుళూరు**
తబిత వివాహం కోసం

**9. బి. శాంతి - కొత్తగూడెం**
సోదరి వివాహం కోసం

**10. జి.ఐ. తారాదేవి - విశాఖపట్నం**
కుమారుని (జోయల్) ఆరోగ్యం కోసం

**11. వై.యస్. అబ్రహాం - చిట్టూరు**
ఆర్థికసమస్యలు తొలగిపోవుటకోసం

**12. కె. గంజిల్లయ్య - ఆథోని**
పిల్లల చదువులు ఉద్యోగాలు కోసం

**13. బి.పద్మ - రాజమండ్రి**
నాన్నగారి మారుమనస్సు కోసం

**14. పి. రవికుమార్ - నిడదవోలు**
తండ్రిగారి ఆరోగ్యం కోసం

**15. డి. కృపావతి - బెంగుళూరు**
కుమారుని వివాహం కోసం

**16. శ్రీమతి శారాబాయి - రాజమండ్రి**
రాజేష్‌కుమార్ ఆరోగ్యం కోసం

**17. యం. వీరభద్రరావు - రాజమండ్రి**
ఋణబాధలు తీరుట కోసం

**18. వి. ప్రభుదాసు - ఏలూరు**
ఝాన్సీ వివాహము కోసం

**19. యం. ప్రేమాసంభాషణ - చైన్నె**
తమ్ముని వివాహం కోసం

**20. జిజియా - రాజమండ్రి**
నాన్నగారి ఆరోగ్యం కోసం

**21. బి. నీలపతి - విశాఖ జిల్లా**
పిల్లల చదువుల కొరకు

**22. టి. దేవకుమారి - జి. కొండూరు**
కుటుంబ రక్షణ కోసం

**23. టి. శోభారాణి - హన్మకొండ**
కుమారుని ఉద్యోగము కోసం

**24. లండకన్నమ్మ - శ్రీకాకుళం**
కుటుంబము కోసం

**25. యం. విజయకుమారి - భీమిలి**
ఆధ్యాత్మిక ఎదుగుదల కోసం

**26. కె. కుమారి - నంధ్యాల**
కుటుంబ సమస్యల కోసం

**27. మట్టా అరుణదేవి - రాజమండ్రి**
కుటుంబము కోసం

**28. రాజమ్మ - గుత్తి**
కుటుంబసమస్యల కోసం

**29. డి. తేజస్విని - చల్లపల్లి**
కుటుంబము కోసం

**ఆగష్ట గళ్ళనుడి కట్టు**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | ■ | 2 | | | 3 | ■ | 4 | 5 |
| | ■ | 6 | ■ | ■ | ■ | | 7 | ■ | |
| ■ | 8 | | | ■ | 9 | | | ■ | |
| 10 | | ■ | ■ | 11 | | ■ | | ■ | ■ |
| ■ | | 12 | ■ | | ■ | ■ | ■ | 13 | 14 |
| ■ | 15 | | | ■ | ■ | ■ | 16 | | |
| 17 | ■ | | ■ | 18 | | | ■ | ■ | |
| | ■ | ■ | 19 | | ■ | ■ | ■ | 20 | ■ |
| 21 | | | ■ | ■ | 22 | | 23 | | |
| | ■ | ■ | ■ | 24 | | ■ | | | ■ |

**సూచనలు**

1. స్పందనలో ప్రింట్ చేసిన గ.ను.కలోనే పంపాలి. వేరుగా పంపినవి స్వీకరించబడవు.
2. పూర్తి చేసిన గ.ను.క. ఆగష్టు 20 లోపు మాకందేటట్లు పంపాలి.

పూర్తిచేసి పంపిన వారి పేరు : ..............................

స్పందన కోడ్ : ..............................

..............................

**అడ్డం**

1. – – చేత కీడును జయించుము.
2. ఎ – – – – నాలుకను సాదుచేయ నేరడు. (యాకోబు)
4. – – లు లేని విశ్వాసము మృతము.
8. యూదా – – – నందు పెరెసును కనెను.
9. సరిగమపదని "సనిద" – – –
10. జీవించుచున్నావన్న – – మాత్రమున్నది గాని నీవు మృతుడవే.
11. నయోమి కోడలు – –
13. పేతురు స్వరము గుర్తు పట్టిన చిన్నది. – –
15. శారా దాసి – – – (తలక్రిందులు)
16. రూతును పెళ్ళాడిన వ్యక్తి. – – – (తలక్రిందులు)

**Regd.No.PMG/VJ/13-20-3** **RNI No.32106/76**
Licence to post without pre-payment Memo No.Tech 31 pre-pymt / Spandana dtd at VJA-10, the 2-1-03

